# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

ఆదివారం | 21 జనవరి 2024 | పేజీలు 8


## తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర కు ప్రశంసా పత్రం


మిగతా 2లో.

డిఐజి నుండి ప్రశంసా పత్రం అందుకుంటున్న తొట్టంబేడు ఎస్ ఐ రాఘవేంద్ర

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం ఎస్సై రాఘవేంద్రకు శనివారం తిరుపతి పద్మావతి యూనివర్సిటీలో జరిగిన పోలీసులు సమీక్ష సమావేశంలో అనంతపురం రేంజి డిఐజి ఏఎస్. అమ్మిరెడ్డి ప్రశంసా పత్రం అందించి అభినందించారు. గత ఏడాది నవంబర్ 29 వ తేదీ కురిసిన భారీ వర్షాలకు మండలం కారాకొల్లు వద్ద ఉన్న గుండ్ల మడుగు వాగు దాటేందుకు ప్రయత్నిస్తుండగా వరద

## రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన అవసరం

### జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్



గోడపత్రికలను ఆవిష్కరించి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కలిగించుటకు కేంద్ర ప్రభుత్వం వారు గత 35 సంవత్సరాలుగా జనవరి మాసము నందు రహదారి భద్రత మాసమును నిర్వహించడంజరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు.శనివారం జిల్లా పోలీస్ గ్రౌండ్స్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ.రిషాంత్ రెడ్డి తో కలసి భద్రత మాసోత్సవాలకు సంబంధించిన బ్యానర్లు, గోడ పత్రికలు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో..

## దొంగ ఓటర్ల సూత్రదారులపై చర్యలు ఏవి...?

- దొంగ ఓట్లకు కేరాఫ్ గా తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాలు
- దొంగ ఓట్లు కార్డులు తోపుడు బండిపై కుప్పలుగా వేసి తెలుగు యువత ఆధ్వర్యంలో నిరసన...



నిరసన తెలుపుతున్న తెలుగు యువత నాయకులు

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** తిరుపతిలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద తెలుగు యువత, టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దొంగ ఓటర్ లిస్ట్ పై వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.. దొంగ ఓట్లను దొంగ ఓట్ల లిస్టును తోపుడు బండి పై కుప్పలు కుప్పలుగా వేసి ఎలక్షన్ కమిషన్ దొంగ ఓట్ల పై స్పందించాలంటూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు మాట్లాడుతూ.. తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల్లో యదేచ్ఛగా దొంగ ఓట్లను వైకాపా నాయకులు నమోదు చేసుకున్నారని తిరుపతి ఉప ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని ఉద్దేశంతో అధికారులను అడ్డం పెట్టుకొని దొంగ ఓట్ల నమోదు చేసుకుని దొంగ ఓటర్ కార్డులతో మిగతా 2లో....

## పల్లెబాటతో ప్రజల్లోకి..

- సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం
- ప్రతి పంచాయతీకి మొదటి విడతగా.. రూ.30 లక్షల నిధులు
- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం



మాట్లాడుతున్న తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పల్లెబాటతో ప్రజల్లోకి వెళ్లాలని తుడా ఛైర్మన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నిర్ణయించారు. ప్రజలకు అందించిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించేందుకు కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. ఈ మేరకు శనివారం యర్రావారి పాలెం మండల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో వెలుగు కార్యాలయంలో, అలాగే చిన్నగొట్టిగల్లు మండల ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో ఎంపిడిఓ కార్యాలయంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఏ నియోజకవర్గంలో లేని విధంగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే ప్రజలు సంక్షేమ నిధులతో ఆర్థిక పురోగతి సాధించారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో చరిత్రలో మునుపెన్నడూ జరగనంత అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కానుకలు అందించడం తో పాటు విపత్తుల నేపథ్యంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తన కుటుంబం అండగా నిలుస్తున్న పరిణామాలను వివరించారు. ఇప్పటి వరకు పంచాయతీకి అభివృద్ధి పనుల నిమిత్తం రూ.4 కోట్ల మేర తుడా నిధులు కేటాయిం చామన్నారు. యర్రావారిపాలెం మండల పరిధిలో 12 పంచాయతీలు, చిన్నగొట్టిగల్లు మండల పరిధిలో 13 పంచాయతీలు ఉన్నాయన్నారు. ఒక్కో పంచాయతీకి మిగులు పనుల నిమిత్తం మొదటి దశలో రూ.30 లక్షల నిధులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. పల్లెబాట కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్ళే ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యలను అప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు కార్మిక చట్టాలు గురించి తెలుసుకోవాలి

### - శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** న్యాయ విజ్ఞాన సదస్సులో భాగంగా శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి కోకోకోలా ఫ్యాక్టరీ 12వ అదనపు జిల్లా జడ్జి ఆదేశాలు మేరకు ఎన్విరాన్మెంటల్ చట్టం, లేబర్ చట్టం మీద న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ, న్యాయవాదులు గుమ్మల రాజేశ్వరరావు, శ్రీరామ్, మహిళ న్యాయవాది సుభాని కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి బేబీ రాణి మాట్లాడుతూ చట్టం ఎవరు చుట్టం కాదని, చట్టం దృష్టిలో అందరూ సమానులేనని, తప్పు చేస్తే చట్టం తన పని తాను చేసుకుని పోతుందని తెలిపారు. కార్మిక చట్టం కింద ప్రతి ఒక్కరు అనుగుణంగా పనిచేయాలని తెలిపారు.



నాయ విజ్ఞాన సదస్సులో శ్రీకాళహస్తి జడ్జీలు

# ఘనంగా సామాను శ్రీధర్ రెడ్డి ఎస్ఎస్ఆర్ జన్మదినం


శ్రీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రముఖ సంఘ సేవకులు, సామాను శ్రీధర్ రెడ్డి జన్మదినం వేడుకలు శనివారం ఆయన నివాసంలోని శ్రీధర్ రెడ్డి గార్డెన్స్ లొ ఘనంగా నిర్వహించారు. సామాను శ్రీధర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని స్నేహితులు, అభిమానులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఎస్ఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద బాణాసంచా కాల్చి అభిమానుల శ్రేయోభిలాషులు మధ్య భారీ కేక్ కటింగ్ చేసి జన్మదినం వేడుకలు చేసుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. తన జన్మదినం సందర్భంగా తనను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినందుకు విచ్చేసి న శ్రీకాళహస్తి నియోజకవర్గం, సమీప గ్రామీణ ప్రాంతాలు నుంచి హాజరైన అబి మానులకు ప్రజలకు సుమారు పదివేల మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సామాను శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మిత్రులు శ్రేయో భిలాషులు అభిమానులు క్రీడాకారులు ప్రజలు మధ్య తన జన్మదినం జరుపుకోవడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అందరి ఆశీర్వాదంతో తాను సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంచి మనసు గల ఎంతో మంది తనకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూనే క్రీడలు అభివృద్ధికి క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అంద చేస్తానని తెలిపారు. తన జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా కలిసి చరవాణి వివిధ సోషల్ మీడియాలోనూ తనకు జన్మదినం శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. కాగా సామాను శ్రీధర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రాలకు చెందిన వారితో పాటు శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలకు చెందిన చెందిన పలువురు ప్రముఖులు పార్టీలకతీతంగా ఆయనకు జన్మదినం శు భాకాంక్షలు తెలియచేశారు. సామాను శ్రీధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన నివాసం సామాను శ్రీధర్ రెడ్డి గార్డెన్స్ పరిసర ప్రాంతాలు వద్ద శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు సందడి వాతావరణం నెలకొంది.

## దొంగ ఓటర్ల సూత్రదారులపై
## చర్యలు ఏవి...?

**మొదటి పేజీ తరువాయి....** బూతుల్లోకి పంపించి యదేచ్ఛగా దొంగ ఓట్లు వేసే కార్యక్ర ౼మాన్ని నిర్వహించారు దానిపై ఆరోజు మేము పోరాడిన ఏ అధి కారి స్పందించ లేదని అయితే కేంద్ర ఎన్నికల కమిషన్ ఫిర్యా దులపై దృష్టి పెట్టడంతో ఐఏఎస్ ఆఫీసర్ గిరీష్ మరో ఇద్దరు పోలీస్ అధికారులను ముగ్గురు రెవెన్యూ అధికారుల పై చర్య తీ సుకున్నారని గుర్తు చేశారు. అయితే దీని వెనకాల ఎవరున్నారు ఎవరు నమోదు చేయమన్నారని ఎవరు నమోదు చేయించారు ఎవరింట్లో ఈ ప్రక్రియ జరిగింది దీనికి కారకులు ఎవరు అనేదానిపై ఎలక్షన్ కమిషన్ దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. భూమన కరుణాకర్ రెడ్డి , భూమన అభినయ్ రెడ్డి ఆధ్వ ర్యంలోనే ఈ దొంగ ఓట్ల నమోదు కార్యక్రమం జరిగిందని అం దరికీ తెలిసిందేనన్నారు. గత పార్లమెంటు ఉప ఎన్నికలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దగ్గరుండి దొం గ ఓట్లు వేయిపించారని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కళ్యాణ మండపం నుండే ఈ తతంగం అంతా జరిగిందని ఆరోపి ంచారు. ఆ నాయకులపై ఎందుకు ఎలక్షన్ కమిషన్ చర్యలు తీ సుకోలేదని ప్రశ్నించారు. అందుకు సంబంధించిన అధికా రులపై చర్యలు తీసుకున్నారే తప్పా,అసలు సూత్రధారులపై చ౼ర్యలు ఎందుకు చేపట్టలేదని ఆయన ఎలక్షన్ కమిషన్ ను ప్రశ్ని ంచారు... చంద్రగిరిలో లక్ష ఓట్లు పైన దొంగ ఓట్లు నమోదు చేశారని.. తిరుపతిలో 40,000 పైన దొంగ ఓట్లు నమోద యాయని ఆధారాలతో ఫిర్యాదు చేసిన పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టడం లేదని విచారణ చేపట్టిన తర్వాతే కొత్త ఓటర్ లిస్ట్ ను విడుదల చేయాలని కేంద్ర ఎన్నికల కమిషన్ను విజ్ఞప్తి చేస్తున్నామని ఆయన అన్నారు.. తిరుపతి అప్పటి ఎస్పీ రమేష్ రెడ్డి దగ్గరుండి తెలుగుదేశం పార్టీ నాయకులను అరెస్టు చే పించారని పోలీసులను పెట్టి బూతుల్లో దొంగ ఓట్లు వేయిపి ంచారని ఫిర్యాదు చేసిన ఆయనపై చర్యలు ఎందుకు చేపట్ట లేదని ఆయన ప్రశ్నించారు... తెలుగు యువత తిరుపతి పార్లౌెంట్ అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామివారి దర్శనం పేరుతో వచ్చి దొంగ ఓట్లు వేసి వెళ్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. స్వామి వారిని సైతం దొంగ ఓట్ల కు వాడుకోవడం సిగ్గుచేటన్నారు. తిరుపతి అంటే వెంకటేశ్వర స్వామి గుర్తొస్తారని ఇప్పుడు దొంగ ఓట్లు గుర్తొస్తున్నాయని ఎద్దేవా చేశారు. . దొంగ ఓట్లతో ఎన్నికైన నాయకుడు ప్రజలకు ఏమి సేవ చేస్తాడని ఇదే నా సమాజానికి మీరు ఇచ్చే సందేశం అని ఈ రాష్ట్రంలో దొంగ ఓట్ల అసలు సూత్రధారి జగన్మోహన్ రెడ్డి అని తెర వెనకాల సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారని ఆయన అన్నారు సజ్జల రామకృష్ణారెడ్డి అనేక సందర్భాల్లో మా ఓట్లు వేరే ఉన్నాయని చెప్పారని ఆ ఓటు దొంగ ఓట్లేనని ఆయన అన్నారు ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల కమిషన్ తిరుపతి, చంద్రగిరి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సత్వరమే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు అధికార పార్టీ వైసీపీ నేతలు మాటలు విని దొంగ ఓట్ల నమోదు లో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారిపై చర్యలు చేపట్టేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఇప్పటికైనా చదువుకున్న అధికారులు విజ్ఞతతో ప్రవర్తించాలని అధికా ర పార్టీకి లొంగి ఎలా అంటే అలా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తోట వాసు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, రఫీ ,రంజిత్, శ్రీరామ్ బాబి, దిలీప్ రాయల్, గోపి, లోకేష్ రాయల్, నవీన్, జై కృష్ణ ,నాగరాజు, యుగంధర్, సురేష్టి,టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, రూపేష్. తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో కనీస ఏర్పాట్లు చేసుకోండి


అధికారులకు సూచనలు ఇస్తున్న తహసీల్దార్ రవికుమార్

**కార్వేటినగరం, మేజర్ న్యూస్ :**త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు నిర్వహించనున్నందున పోలింగ్ కేంద్రాలలో ముందస్తు ఏర్పాట్లలో భాగంగా విద్యుత్తు త్రాగునీరు మరుగుదొడ్లు రయాంపుల సౌకర్యం కల్పించవలసినదిగా అందరూ సెక్టోరల్ అధికారులకు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మరియు అసిస్టెంట్ ఇంజనీర్ పంచాయత్ రాజ్, కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని తాసిల్దార్ రవికుమార్, మండల పరిషత్ అభి వృద్ధి అధికారి మోహన మురళి నిర్వహించారు. సందర్భంగా ఏ రా ఏటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 2 6వ తేదీలోగా ఏర్పాటు చేయాలని స్పష్టమైన ఆ దేశాలు జారీ చేయడం జరిగింది, మరియు పా ఠశాలల్లో కిటికీలు డోర్లు మొదలైనవి రిపేరు చేయవలసినదిగా ఆదేశించడం అయినది, సదరు ఖర్చు నాడు నేడు నిధులు నుండి భరించవలసినదిగా జి ల్లా కలెక్టర్ వారు ఆదేశించిన మేరకు సదరు ఏర్పాట్లు చేయవలసినదిగా మండల విద్యా శాఖ అధికారులను కోరడమైనది సదరు సమీక్ష సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ మనోజ్ కుమార్ ఏ ఈ పంచాయతీ రాజ్ దినేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

### త్రిలోక్ త్వరగా కోలుకోవాలని
## బలిజ కులస్తులు ప్రత్యేక పూజలు

**కుప్పం, మేజర్ న్యూస్:** టిడిపి నాయకులు త్రిలోక్ నాయుడు త్వరగా కోలుకోవాలని బలిజ కులస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కుప్పం పట్టణంలోనీ రాధ కృష్ణా రోడ్డులో నెలకొని ఉండు శ్రీ రాముల దేవస్థానంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్,మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి,11 క్లస్టర్ ఇంచార్జి త్రిలోక్ నాయుడు త్వరగా కోలుకోవాలని కుప్పం నియోజకవర్గ బలిజ కులస్థులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం బలిజ కులస్తుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొన్నారని సమచారం.ఈ సమావేశంలో బలిజ కులస్తుల సమావేశంలో టీడీపీ మునిసిపాలిటిలోని 11వ క్లస్టర్గా త్రిలోక్ కొనసాగుతున్నారు.ఆ పేరు మీదగా పార్టీలో ఆయన స్థానాన్ని అలానే కొనసాగిస్తూ..ఆయన కొలుకొనెంత వరుకు బలిజ కులస్తులకీ సంబంధించిన వారికీ ఒక్కరికీ తాత్కాలిక బాధ్యతలు అప్పజెప్పాలని బలిజ కులస్తులు నిర్ణయించారని సమాచారం.ఎట్టి పరిస్థితులలో బలిజ కులస్తులకే అవకాశం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో బలిజ కులస్థులు సత్యేంద్ర శేఖర్, వేపూరు చలపతి, బెందనకుప్పం వెంకటరమణ బాబు,ఆర్.ఆర్.రవి, ప్రభాకర్,సోము శేఖర్, కంగుంది మంజు నా థ్,మంజునాథ్,డీలర్ వెంకటేష్, లోకేష్, అభిలాష్, సుగుణమ్మ, శ్రీను, కంగు ంది నాగరాజ్, శివ రాయల్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత పై
## ప్రజలకు అవగాహన అవసరం

**మొదటి పేజీ తరువాయి....** ఈ నెల20 వ తేదీ నుండి ఫిబ్రవరి 19 వరకు రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించేందుకు నిర్ణయి%శీ%చారని,ప్రత్యేకంగా ఈ భద్రత మాసోత్సవాలు యువతకు రహదారి భద్రత పై సాంకేతికంగా అవగాహన కల్పించుట ప్రధాన ఉద్దేశ్యమని, ఈ కార్యాక్రమము కు సంబంధించి రాష్ట్రప్రభుత్వం వారు కార్యా చరణ ప్రణాళికను నిర్ధేశించారనాన్నరు.ఇందుకు సంబ ంధించిబ్యాన ర్లు,గోడపత్రికలు కరపత్రాలను తయారుచేయడం జరిగిందని తెలిపారు. ఇం దుకు అనుగుణంగా రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన క౼ల్పించుటకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుచున్న వనాన్నరు. ఈ బ్యానర్లు కరపత్రాలను ఆవిష్కరించు కార్యక్రమం లో ఉపరవాణా కమీషనర్ నిరంజన్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తిరుమల, మేజర్ న్యూస్** :శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటు ంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొ క్కులు చెల్లించుకున్నారు. దర్శ నానంతరం రంగనా యకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా.ఆలయ అధిక ారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్క రించారు. ఆలయం వెలుపల మీడియాతో కడియం శ్రీహరి మాట్లాడుతూ పార్లమెంట్ ఎ న్నికలకు కేసీఆర్ నాయక త్వంలో ఒంటరిగానే బి ఆర్ఎస్ బరిలో దిగుతు ందన్నారు. ప్రజలు ప్రతిపక్ష పాత్ర పోషించే అవకాశం ఇచ్చారు. ప్రజా తీర్పుకు శిరసా వహిస్తామని తెలి పారు. రాబోయే రోజుల్లో త ెలంగాణ హక్కుల గురించి., నది జలాల్లో రావాల్సిన వా టాపై పోరాడేది కేవలం బిఆ ర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రశ్నించే గొంతు కను మాత్రమే పార్లమెట్ కు పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ విష య ంలో బీజేపీ., కాంగ్రెస్ స్పష ్టమైన నిర్ణయాన్ని తీసుకో లేదన్నారు.కృష్ణానది జల వా టాపై పోరాడే పార్టీ కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని తెలిపారు. ప్రాజెక్టులపై కేం ద్ర ప్రభుత్వం పెత్తనంపై బిఆర్ఎస్ వ్యతిరే కిస్తుంద న్నారు. ఆపరేషన్ మ్యానువల్ ప్రకారమే నీటి విడుదల ఉ ంటుందని తెలిపిన ఆయన. నాగార్జున సాగర్., శ్రీశైలం ప్రాజెక్ట్ లను కేంద్రం తమ



ఆధీనంలోకి తీసుకోవడం వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇరు తెలుగు రాష్ట్రాలు వ్యతిరే కించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కేఆర్ఎంబీ ఆధీనంలోకి ప్రాజెక్టులు వెళ్లకుండా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

## తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర కు ప్రశంసా పత్రం

**మొదటి పేజీ తరువాయి....**

ఉధృతి ఎక్కువగా కావడంతో వాగు దాటేందుకు ప్రయత్నిస్తున్న కారాకొల్లు గ్రామానికి చెందిన చిన్న బత్తయ్య నాయుడు(52) ఆయన సతీమణి నాగరత్నమ్మ (42)లు తిరువన్నామలై కు వెళ్లి వెళ్తుండగా వరద ప్రవాహంలో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే అయితే వీరు పక్కనే ఉన్న ఓ విద్యుత్ స్తంభాన్ని పట్టుకొని సాయం కోసం కేకలు వేయడంతో గమనించిన స్థానికులు వెంటనే పోలీసులుకు సమాచారాన్ని అందించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు . దీంతో హుటాహుటిన తొట్టంబేడు ఎస్సై రాఘవేంద్ర అక్కడికి చేరుకుని వరద ప్రవాహంలో చిక్కుకొని విద్యుత్ స్తంభాన్ని పట్టుకొని సాయం కోసం ఎదురుచూస్తున్న భార్యాభర్తలను తొట్టంబేడు ఎస్ ఐ , సిబ్బంది వరద ఉధృతిని కూడా లెక్క చేయకుండా అక్కడికి చేరుకుని వారిని సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు పోలీసులను అభినందించారు. ఈ నేపథ్యంలో శనివారం పద్మావతి యూనివర్సిటీలో జరిగిన పోలీసుల సమీక్ష సమావేశంలో తమ సాహసాన్ని ప్రదర్శించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన ఎస్ఐ రాఘ వేంద్రను అనంతపురం రేంజి డిఐజి ఏ . ఎన్. అమ్మిరెడ్డి అభిన ందించడంతోపాటు ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్ ఐ ను అభినందించారు.

సూర్య

ఆదివారం
21 జనవరి 2024

# వైసిపి ఎన్నికల ఆయుధం "దొంగ ఓటు"



- తిరుపతిలో అభినయ్ రెడ్డి దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారు
- బిఎల్వోలు ఇక మీ వంతే... జర భద్రం
- ఆర్డీవో ఆఫీస్ వద్ద జనసేన పార్టీ శ్రేణుల నిరసనలో ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్

తిరుపతి, మేజర్ న్యూస్ : దొంగ ఓట్లే వైసిపి ఎన్నికల ఆయుధమన్నారు జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద దొంగ ఓట్లుకు నిరసనగా జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సం దర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి పుణ్యక్షేత్రంలో సభ్య సమాజం తలదిం చుకు నేలా నేతలు, కొంద‌రు ప్రభుత్వ ఉద్యోగులు వ్యవహరి స్తున్నా రన్నారు. అధికారంలోకి రావడానికి ఎన్ని త‌ప్పుడు మార్గాలుంటే అన్ని తప్పుడు మార్గా లను అనుసరిస్తు న్నారన్నారు. వైసిపి నాయ కుల దుశ్చర్యకు ఐఏఎస్ అధికారి గిరీషా బలయ్యారన్నారు. దేగ కన్నులాంటి ఎన్నికల సంఘం ముందు తప్పు చేసిన వారికి శిక్ష తప్పదన్నారు. బిఎల్వోలు చిరుద్యోగులని దొంగ ఓట్ల విషయంలో జా గ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల తుది జాబితా విడుదలను వాయిదా వేయాలని డిమా ండ్ చేశారు. తిరుపతిలో అభినయ్ రెడ్డి దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారన్నారు. చంద్రగిరి, తిరుపతిల్లో దొంగ ఓట్లపై పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని తెలిపారు. వైసిపి ధనం, దౌర్జన్యం, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందన్నారు. ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి లు మాట్లాడుతూ దొంగ ఓటర్ల పై పూర్తిస్థాయి విచారణ చేపట్టి ప్రోత్సహించిన అధికార పార్టీ నాయకుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్లను తొలగించిన తర్వాతే తుది జాబితాను తయారు చేయాలన్నారు.పార్టీ రాష్ట్ర, జిల్లా, కార్యవర్గ సభ్యులు, నగర కమి టీ, వార్డ్ డివిజన్ అధ్యక్షులు, జనసైనికులు వీరామహిళలు పాల్గొన్నారు.

## ఐ.ఆర్.ఎంలో మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన




**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని ఐ.ఆర్.ఎం డిగ్రీ కాలేజీ నందు శనివారం నాడు మెగా జాబ్ మేళ కు విశేష స్పందన వచ్చినట్లు కళాశాల చైర్మెన్ బి.యం.దయానిది తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ వై. మధూసుధన్ రెడ్డి మాట్లాడుతూ అల్ట్రస్ట్ టెక్నాలజీస్, అపెక్స్, బ్లూ ఓషయన్, ముత్తుట్ గ్రూప్, క్విజ్ కార్ప్, ఎయిర్టెల్ చానెల్ ప్లే, ర్యాండ్ స్టాడ్, ఇన్నొవ్ కంపెనీలు అయ్యల రెడ్డి కిరణ్ బాబు ( సీనియర్..డైరెక్టర్ ) సి.సి.ఐ వారి ఆధ్వర్యంలో జాబ్ మేళ నిర్వహించినట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా లో 140 విద్యార్థులు హాజరు కాగా వారిలో 116 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. లక్ష్మీదేవి తెలిపారు.

కళాశాలలో నిర్వహించిన సెమినర్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ తరగతులు,మాక్ ఇంటర్వ్యూస్, డెబిట్స్, గ్రూప్ డిస్కషన్స్ తరగతులు ఎంతో దోహదో పడడం వల్ల విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందినట్లు చైర్మన్ బి.యం.దయానిది తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ అభినందిచారు.

## ఎస్వీయూలో
## ఏపిలా, పిజి లాసెట్‌లకు స్పాట్ అడ్మిషన్స్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** శ్రీవేంకటేశ్వర విశ్వవి ద్యాలయంలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా ఏపి లాసెట్, ఏపి పిజి లాసెట్-2023(ఎల్ఎల్ యం, యల్ యల్ బి (ఐదు సంవ త్సరాలు)కోర్సు చేరదలచిన విద్యార్థులకు ఉన్నత విద్యామం డలి మరో అవకాశం కల్పించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య మురళీ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్వీయూ లోని లా విభాగంలో వున్న ఖాళీ సీట్లను స్పాట్ అడ్మిషన్ల ద్వా రా భర్తీ చేస్తామని చెప్పారు. ఖాళీలను వెబ్సైటులో అందుబా టులో ఉంచామని, ఈనెల 25వ తేదీన స్పాట్ అడ్మిషన్స్ లో భాగంగా సర్టిఫికేట్ వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. ఇప్పటివరకు సీటు రాని విద్యార్థులు డి ఓ ఏ కార్యాలయంలో తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్టు చేయవచ్చన్నారు. లా సెట్ -2023లో ర్యాంకు పొందిన విద్యార్థులు మాత్రమే స్పా ట్ అడ్మిషన్లకు అర్హులని, గతంలో రెండు ఫేజ్ లలో అడ్మిషన్లు పొందిన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్లకు అనర్హులని, అలాగే స్పాట్ అడ్మిషన్ల ద్వారా చేరిన వారికి ఫీ రియంబర్స్ మెంట్ సౌకర్యం వర్తించదన్నారు. స్పాట్ అడ్మిషన్స్ కొరకు ఎస్వీయూ వెబ్సైట్ ను సందర్శించాలన్నారు.

## నేడే మెగా వైద్యశిబిరము

**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థులు 1988-89 వ సంవత్సరం కు ప్పం పి.ఈ.ఎస్ ఆసుపత్రి వారి ఆధ్వర్యం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం లో ఉదయం 9 గం.లనుండి మధ్యాహ్నం 1 గం.వరకు ఈ శిభిరము నందు బి.పి,చెక్కర ,గుండె సమస్యలు,థైరాయిడ్,కడుపు నొప్పి,వరిబీజ ము ,అపెండిక్స్,మొలలు,హెర్నియా,నరముల గడ్డలు,కిడ్నీ వ్యాధులు, శరీరం పై అన్ని రకాల గడ్డలు,ప్రేగు సంబందిత వ్యాధులు,మూత్రకోశ వ్యాధులు,చిన్న పిల్లలకు సంబం దించి,కంటిచూపుకు సంబందించిన వైద్య సేవలు అందించబడునని నిర్వాహకులు తెలియజేశారు.

## స్పందన సమస్యలను పరిష్కరించండి : కమిషనర్ హరిత



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** స్పందన, జగనన్న కు చెబుదాం కి వచ్చే సమస్యలను పరిశీలించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేసి, సమస్య పరిష్కారం అయిన వెంటనే స్పందన పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం అన్ని విభాగా ల అధిపతులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. జగనన్నకి చెబుతాం, డయల్ యువర్ కమిషనర్, స్పందనలో వచ్చే ప్రజా పిర్యాదులను ఆలస్యం కాకుండా పరిష్కరించాలన్నారు. ఆడుదాం ఆంధ్రలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది క్రీడాకారులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ దశ వైద్య శిబిరాలకు చిక్సితలు అవసరమైన వారిని జనవరి 3 నుండి జూన్ 30 వరకు జరిగే మెడికల్ క్యాంపులకు పంపించేందుకు సచివాలయ కార్యద ర్శులు, వాలంటీర్ల సహకారంతో కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటి జి.ఎం చంద్ర మౌళి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

## త్రిలోక్ త్వరగా కోలుకోవాలని బలిజ కులస్తులు ప్రత్యేక పూజలు



**కుప్పం, మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులు త్రిలోక్ నాయుడు త్వరగా కోలుకోవాలని బలిజ కులస్తులు ప్ర త్యేక పూజలు నిర్వహించారు.కుప్పం పట్టణంలోని రాధ కృష్ణా రోడ్డులో నెలకొని ఉండు శ్రీ రాముల దేవసా నంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్,మున్సిపల్ చైర్మన్ అభ్యర్ధి,11 క్లస్టర్ ఇంచార్జి త్రిలోక్ నాయుడు త్వరగా కోలుకోవాలని కుప్పం నియోజకవర్గ బలిజ కు లస్థులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు .అనం తరం బలిజ కులస్తుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొన్నారని సమచారం.ఈ సమావేశంలో బలిజ కులస్తుల సమావేశంలో టీడీపీ మునిసిపాలిటిలోని 11వ క్లస్టర్ గా త్రిలోక్ కొనసాగుతున్నారు.ఆ పేరు మీ దగా పార్టీలో ఆయన స్థానాన్ని అలానే కొనసా గిస్తూ..ఆయన కొలుకొనెంత వరుకు బలిజ కులస్తులకీ సంబంధించిన వారికీ ఒక్కరికీ తాత్కాలిక బాధ్యతలు అప్పజెప్పాలని బలిజ కులస్తులు నిర్ణయించారని సమా చారం.ఎట్టి పరిస్థితులలో బలిజ కులస్తులకే అవకాశం ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో బలిజ కులస్థులు సత్యేంద్ర శేఖర్, వేపూరు చలపతి, బెండనకుప్పం వెంకటరమణ బాబు,ఆర్.ఆర్.రవి, ప్రభాకర్,సోము శేఖర్, కంగుంది మంజునాథ్,మంజునాథ్,డీలర్ వెంకటేష్, లోకేష్, అభిలాష్, సుగుణమ్మ , శ్రీను, కంగుంది నాగరాజ్, శివ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆప్ జెండా ఆవిష్కరణ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
నగర పరిధిలోని 1వ వార్డులో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు సుబ్రహ్మణ్యం నివాసం వద్ద శనివారం పార్టీ జెండాను ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జి ఆర్.మణి నాయుడు ఆవిష్కరించారు. అనంతరం వార్డులో ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయం ప్రారంభించి తిరుపతి అసెంబ్లీ కన్వీనర్ బొంతల రాజేష్ రాయల్ ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి ఆమ్ ఆద్మీ పార్టీ తోనే ప్రత్యేక హోదా సాధ్యమని, జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో "చీపురు" గుర్తుకు ఓటేసి అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వం బలపరచలిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సీరా రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి, కోఆర్డినేటర్ అర్ కే పట్టేం, రాష్ట్ర అధికార ప్రతినిధి కోడివక చందు, జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నగేష్, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు కందనూరు జగదీష్, రాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి పవన్, మహిళ కమిటీ సభ్యురాలు ఎమ్. నందిని పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి వామపక్ష కార్మిక సంఘాలు
# రాస్తారోకో విజయవంతం




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** :శ్రీకాళహస్తి నియోజక వర్గం అంగన్వాడీలు నిరవధిక సమ్మెకు సంఘీభావంగా శ నివారం వామపక్ష కార్మిక సంఘాలు చేపట్టిన రాస్తా రోకో జయప్రదమైంది. శ్రీకాళహస్తి పట్టణం ఏపీసీడ్స్ సర్కిల్ వద్ద సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు కార్మిక సంఘాలు నాయకులుతోపాటు అంగన్వాడి నాయకులు రాస్తారోకో, మానవహారం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి వైయస్ మణి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు హరికృష్ణ సంయుక్తంగా మాట్లాడుతూ 40 రోజులుగా తమ న్యాయపరమైన కోర్కెలు సాధన కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వానికి చీమకు ట్టినట్టు కూడా లేదని మండిపడ్డారు. సచివాలయ ఉద్యో గుల దగ్గర అంగన్వాడి సెంటర్లకు తాళాలు పగల గొట్టడం, జిల్లా కలెక్టర్ల ద్వారా బెదిరింపు నోటీసులు ఇవ్వడం, సిడిపిఓలు సూపర్వైజర్ల ద్వారా సంజాయిషీ నోటీసులు ఇప్పించడం, ఎస్మా ప్రయోగించడం దుర్మార్గమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని కేంద్ర కార్మిక సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తూ గతంలో జైల్ బరో కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. అయినా ప్రభుత్వంలో కదలిక రాకపోవడంతో నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రాస్తారోకో నిర్వహించినట్లు వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వాల్సి వస్తుందని హెచ్చరించారు. సిఐటియు నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, రేవతి, సౌజన్య, రాజా, ఏఐటీయూసీ నాయకులు రామిశెట్టి వెంకయ్య, గోపి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మాఫియాను ప్రోత్సహిస్తున్న అధికార పార్టీ

**- దొంగ ఓట్లతో గెలుపు సాధ్యం కాదుద...- మాజీ మంత్రి అమర్నాథరెడ్డి**




చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్ :అధికార వైసిపి పార్టీ మాఫియాను ప్రోత్సహిస్తూ దొంగ ఓట్లతో విజయం సాధించాలని ప్రయత్నం చేస్తుందని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న అధికార పార్టీ ఆగడాలను వచ్చే ఎన్నికల్లో ఎదుర్కొంటామని మాజీ మంత్రి అమరనాథరెడ్డి హెచ్చరించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం, మైన్స్, ఇసుక మాఫియాతో కోట్లాది రూపాయలు ఆర్జించిన వ్యక్తులకు సీట్లు కేటాయించి ఎన్నికల్లో విజయం సాధించేందుకు అధికార పార్టీ ప్రయత్నిస్తోందన్నారు. భారీ స్థాయిలో దొంగ ఓట్లను అధికారుల అండతో చేర్పించారని ప్రజలు గమనించాలని సూచించారు. దొంగ ఓట్ల పై న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.అనంతరం మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఒక లక్ష ఇరవై ఏడు వేల దొంగ ఓట్లు అధికార పార్టీ జమ చేసిందని నియోజకవర్గాల వారీగా అవినీతి ఓట్లను సంబంధిత అధికారులు తొలగించకపోతే ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకు పోతామని తెలిపారు. తథనంతరం పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ మురళి మోహన్ మాట్లాడుతూ వైకాపా పార్టీ ఎస్సీలకు భద్రత కల్పిస్తామని మాటలతో చెబుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించి ఎస్సీలను ఊచ కోత కోస్తున్నారని ప్రతి ఎస్సీ మేధావులు, విద్యావంతులు ఆలోచించి ఎన్నికల సమయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే పార్టీని కారంలోకి తీసుకురావాల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ మేయర్ కటారి హేమలత, మాజీ సర్పంచ్ సీనియర్ తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మేషాక్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ రెడ్డికి మెమొంటో బహుకరించిన రాష్ట్ర బిషప్ కౌన్సిల్ చైర్మన్

తిరుపతి, మేజర్ న్యూస్:నగర నడిబొడ్డున 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ కుమార్ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ నమూనా మెమొంటోను బహుకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిషప్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా విజయవాడ నగర నడిబొడ్డులో 400 కోట్ల రూపాయలు వెచ్చించి ఈ 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశంలోనే అతిపెద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జాతికి అంకితం చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి తనతో పాటు దళిత సంఘాల నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వీరితోపాటు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, మెరుగు చందన్, నాగ్, చంద్రమౌళి, కే జగదీష్, ఎం మధు ఉన్నారు.

## మరలా నారాయణ స్వామికే అవకాశం కల్పించాలి

**- వేరొకరికి అవకాశం కల్పిస్తే స్వచ్ఛంద రాజీనామాకు సిద్ధం**
**- వైసీపీ జీడి నెల్లూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి**



చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: డిప్యూటీ సీఎం నారాయణ స్వామికే మరలా 2024 సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని వైసిపి జీడి నెల్లూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోద రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిత్తూరు ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి వై యస్ రాజశేఖర్ రెడ్డి మరణం అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి నిష్క్రమించి ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటుచేసిన వై ఎస్ ఆర్ సీ పీ పార్టీ ఆవిర్భావం నుంచి గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గడపగడప కార్యక్రమాన్ని చేపట్టి వైసిపి పార్టీ అభ్యున్నతికి కృషిచేసిన డిప్యూటీ సీఎం నారాయణస్వామికే మరో మారు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. లేని పక్షంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని అరు మండలాలకు చెందిన నాయకులు తమ పదవులకు స్వచ్ఛంద రాజీనామా చేయడం తధ్యమని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, పెనుమూరు మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు అమీన్, వైసిపి నాయకులు రాజారెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా గూడూరు ఆదినారాయణ రెడ్డి



తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్: తిరుపతి జిల్లా రవాణా శాఖ అధికారిగా గూడూరు ఆర్టీవో ఆదినారాయణ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా రవాణా శాఖ అధికారిగా ఉన్న సీతారామిరెడ్డిని ఉపరవాణా అధికారిగా ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ విజయవాడ ప్రధాన కార్యాలయంకు బదిలీ చేశారు. గూడూరు ఆర్టీవోగా విధులు నిర్వహిస్తున్న ఆదినారాయణ రెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణ రెడ్డికి జిల్లా రవాణా శాఖ కార్యాలయం అధికారులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలా అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

**రహదారి భద్రతకు చెందిన గోడపత్రిక ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అది వారి ప్రాణానికే కాదు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అది వారి ప్రాణాలకు రక్షణగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి తెలిపారు. నేటి నుంచి ఫిబ్రవరి19 వరకు 35వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నేపథ్యంలో శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రహదారి భద్రత పై కరపత్రాలు, గోడపత్రిక, బ్యానర్ లను జిల్లా కలెక్టర్ డిటిసి గా పదోన్నతి పొందిన సీతారామి రెడ్డి, జిల్లా రవాణా శాఖ అధికారి ఆదినారాయణ రెడ్డి, రవాణా శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ త్రాగి వాహనాలు నడపరాదని అది వారి ప్రాణానికే కాదు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని అది వారి ప్రాణాలకు రక్షణగా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని, రహదారి ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి సకాలంలో తరలించి వారి ప్రాణాలను కాపాడాలని, ఇందులో భయపడాల్సిన పని లేదని తెలిపారు.

## అనుబంధ దేవాలయాలు అభివృద్ధి పనులు పరిశీలన

**అంజూరు తారక శ్రీనివాసులు**

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధం దేవాలయాలు మార్కండేయ తీర్థం, ఏడు గంగమ్మ గుడి, గిరి ప్రదక్షిణలో ఐదు నూతన మండపాలు, దుర్గా మలల్లేశ్వర ఆలయం పనులను ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ దేవస్థానంకి దేవాలయాలైన వెయ్యి లింగాల కోనలో మార్కండేయ తీర్థం,దుర్గా మల్లేశ్వర ఆలయము కుంభాభిషేకం పనులను వేగవంతం చేయాలని అధికారులకు మరి కాంట్రాక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గిరిప్రదక్షిణ వెళ్లే దారిలో నూతనంగా ఐదు మండపాలను మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు లోపల పనులను పూర్తి చేసి అందుబాటులో తేవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఏడు గంగమ్మల దేవాలయం పనులను మరింత వేగం చేసి పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ యొక్క అభివృద్ధి పనుల్లో ఎక్కడ కూడా నాణ్యత పరిమాణాలు ఉండే విధంగా చూసుకోవాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు ఏఈ రాజేశ్వరి, వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, కాంట్రాక్టర్స్ భాస్కర్ ముదిరాజ్, రాఘవరెడ్డి, తేజు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోన్నేగానిపల్లె గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

శాంతిపురం మేజర్ న్యూస్:కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్రను స్థానిక మండల పరిధిలోని సోన్నేగానిపల్లె గ్రామ సచివాలయంలో శనివారం నిర్వఇంచారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామీణ ప్రజలకు తెలియజేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమహంస యోగనంద విద్యాలయ విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అధికారులు విద్యార్థులను అభినందించడం జరిగింది .ఈ కార్యక్రమం లో ఎంపీడీవో హేమమాలిని, ఈవోపీఆర్డి ఈశ్వర్ ఏపిఎం, గ్రీట పలువురు అధికారులు రవినాయక్ విద్యాలయానికి ఉపాధ్యాయులు నళిని, ఉదయ రాణి, శ్వేత, షబ్రిన్ పాల్గొన్నారు.



# బహుముఖ మేధస్సు భువనిక సొంతం




**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్:** బహుముఖ మేధస్సును భువనిక సొంతం చేసుకుంటూ అందరిని ఔరా అనిపించే విధంగా ఐదు సంవత్సరాలు చిన్నారి ఇంత చిన్న వయసులో భగవద్గీత శ్లోకాలు, రాముడి వంశవృక్ష చరిత్రను, అన్నమయ్య సంకీర్తనలను అలవోకగా ఆలపించి అందరిని అబ్బుర పరిచింది. తిరుపతి నగర పరిధిలోని సత్యనారాయణపురం చెందిన అంజూరు భువనిక తన టాలెంట్తో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించుకుందని తల్లి కవిత మీడియాకు తెలియజేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫ్యూచర్ అండ్ ప్లే స్కూల్ అకాడమిక్ హెడ్ స్వర్ణలత, తల్లి కవితలతో కలిసి భూమిక మీడియా ముందు తాను నేర్చుకున్న భగవద్గీత శ్లోకాలను, రాముడి వంశవృక్ష చరిత్రను, అన్నమయ్య సంకీర్తనలను ఆలపించి తన ప్రతిభను ప్రదర్శించింది. ఈ సందర్భంగా స్కూల్ అకాడమిక్ హెడ్ స్వర్ణలత మాటాడుతూ తమ పాఠశాలలో ఉన్న ఈ తరం చిన్నారులకు భారతీయ సనాతన గ్రంధాలు, మంచి నడవడిక నేర్పే క్రమంలో భువనకలో ఉన్న ప్రత్యేక సృజనాత్మకతను గుర్తి ంచి చిన్నారికి మరింత తం ఫున అందించామని, ఫలితంగా భువనిక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వందే భారత్ భీష్మ టాలెంట్ కిడ్ అవార్డులను దక్కించుకుందన్నారు. చిన్న వయసులో ఇలా అలవోకగా భగవద్గీత శ్లోకాలు చెప్పడం అరుదని, మరింత తరపున ఇచ్చి ప్రపంచానికి భువనక టాలెంట్ నిరూపిస్తామని తల్లి కవిత ఆశాభావం వ్యక్తం చేశారు.

## పార్టీని బలోపేతం చేయండి..
# ప్రతి కార్యకర్త యుద్ధ సైనికులా పనిచేయాలి

### రాష్ట్ర ఇంచార్జ్ మని నాయుడ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**అమ్ ఆ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని ఆ పార్టీ.రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్ చార్జ్ మని నాయుడు పిలుపునిచ్చారు చంద్రగిరి లోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో శనివారం జరిగిన అమ్ ఆద్మీ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. చంద్రగిరి బైపాస్ రోడ్ లోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో శనివారంఅమ్ ఆద్మీ పార్టీ చంద్రగిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్ చార్జ్ మని నాయుడు హాజరయ్యారు కార్యక్రమంలో భాగంగా ముందుగా చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అక్కడి నుండి ర్యాలీగా కళ్యాణ మండపం చేరుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అరవింద్ కేజ్రీవాల్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త పని చేసి రాష్ట్రంలో అమ్ ఆ పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలాకృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సిరా రమేష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటాచలపతి తిరుపతి జిల్లా అధ్యక్షులు,నీరుగట్టు నగేష్. ఆర్కే పట్నం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి బాలసుబ్రమణ్యం రాష్ట్ర అధికార ప్రతినిధి కోడివాకు చందు జగదీష్, నందిని, శేఖర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీలేరులో
# జనసేన సమావేశం

**కల్లూరు మేజర్ న్యూస్.**
ఉమ్మడి జిల్లా పీలేరులో ఆదివారం మొరవపల్లి శ్రీవారి కల్యాణ మండపంలో జనసేన పార్టీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జనసేన పార్టీ నాయకుడు కామిశెట్టి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి జనసేన పార్టీని అభివృద్ధి పథంలో నడిపించటం జరుగుతుందన్నారు. ఆదివారము 2000 మందితో ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జనసేన పార్టీ సమావేశానికి జనసైనికులు అభిమానులు అందరూ కలిసి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గడప-గడపకి తెదేపా

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
మండలంలోని దుర్గసముద్రం గ్రామప ంచాయతీ దాదేపల్లి నందు తెదేపా పుంగనూరు ఇంచార్జ్ చల్లా బాబు గడప గడప కు తిరిగినారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెదేపా మండల అధ్యఅధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి(చిట్టి), ఆవుల రామచంద్ర, షణి, లక్ష్మీపతి రాజు, కొలింపల్లి గణేష్,నిజాం,వెంకట్రమణ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం
# పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**
శ్రీకాళహస్తి పట్టణం 31 వవార్డు శ్రీ రామ్ నగర్ కాలనీలో పట్టణ అధ్య క్షులు విజయ్ కుమార్, క్లస్టర్ ఇం చార్జి కంఠా రమేష్, యూనిట్ ఇం చార్జి కేవి ప్రతాప్ ,మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయుడు, సత్రవాడ ప్రవీణ్, మునికృష్ణ ఆచారి, విజయ్ కుమార్ నాయుడు, విష్ణు వర్ధన్ రెడ్డి,బాబు రెడ్డి, మల్లీశ్వరి, శ్రీనివాసులు రెడ్డి, జయప్రకాశ్, వెంకటరత్నం నా యుడు, నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్ర మ ంలో భాగంగా శ్రీకాళహస్తి ని యో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీ మణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 31వ వార్డు ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది. శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్‌కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల
# రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆనారోగ్యంతో మృతి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కళాశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి. ఆయన పనిచేసిన కాలంలో చదువుకున్న విద్యార్థులకు ప్రిన్స్ పాల్ మాత్రమే కాదు, క్లాస్ టీచర్‌గా, స్నేహితుడుగా, మార్గదర్శిగా, తండ్రిగా,పేద విద్యార్థుల పెన్నిధిగా, తన చిరునవ్వుతో నే విద్యార్థుల్లో క్రమశిక్షణ తీర్చిదిద్దిన మహా మనిషిలిరాజా వీధిలోనే కాపురం వుండి కుటుంబంలో వ్యక్తిగా కార్వేట నగరవాసులకు ఆత్మబంధువు అయ్యారు. రిటైర్ అయి ఏళ్లు గడిచినా కళాశాలలో ఏ కార్యక్రమం జరిగినా నిత్య ఆత్మీయ అతిథిగా పాల్గొ నే వారు. కళాశాలఅభివృద్ధికి హృదయంలో గుడి కట్టుకున్న వ్యక్తి నిగర్వి, నిరాడంబరులు, అజాతశత్రువుగా అందరి అభిమానం, ఆత్మీయత పొందిన వ్యక్తి. ఆయన మరణం తీరని లోటు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని కో రుతున్నాం. వారికి ముగ్గురు కు మార్తెలు. ఒక కుమారుడు ఉన్నారు. అందరూ మంచి విద్యావంతులు ఉపాధ్యాయ వృత్తిలో కొన సాగుతున్నారు. కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత అధ్యాపకులు ధనంజయ రెడ్డి వారి అల్లుడు.. మరొక అల్లుడు పాలిటెక్నిక్ కాలేజ్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. కుమారుడు అమెరికాలో ఉన్నారు.

# శ్రీరామచంద్రమూర్తి శోభా యాత్రను జయప్రదం చేయండి

**కుప్పం, మేజర్ న్యూస్ :** అయోధ్య నగరంలో జరుగుతున్న బాల రాముడి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా కుప్పం ఖండ (నియోజకవర్గం) లోని ప్రతి పంచాయతీలోనూ గ్రామాలలోనూ గల దేవాలయాలలో రామనామ సంకీర్తన మహా యజ్ఞం జరగనున్నట్టు విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, రామానుజ గోష్ఠి, మహిళా మండలి సంయుక్తంగా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం రామచంద్ర మూర్తి ఆలయాన్ని రామ జన్మ స్థానం అయోధ్య నగరం నందు నిర్మించి, శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్టాపన ఈనెల 22వ తేదీ సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా హిందువులు శ్రీరామ చంద్రమూర్తి శోభాయాత్ర నందు పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా కుప్పం పట్టణం నందు సుజ్ఞానానంద ఆశ్రమం నుండి పాతపేటలోని ఆంజనేయ స్వామి దేవస్థానం వరకు మహా దీప ప్రజ్వలనతో మహిళామూర్తులచే శ్రీరామ నామ మహా మంత్ర జపంతో నగర సంకీర్తన నిర్వహించనున్నామన్నారు. ఇందులో భాగంగా 108 సార్లు శ్రీరామ నామ జపం, హనుమాన్ చాలీసా పారాయణంతో పట్టణంలోని నేతాజీ రోడ్డు మీదుగా నగర సంకీర్తన జరుగుతుందన్నారు. అంతేకాక ప్రధానంగా 108 గ్రామాలలో, 108 దేవాలయాలలో శ్రీరామ నామ జప మహా యజ్ఞం చేపట్టనున్నట్టు తెలిపారు. కావున పట్టణ పరిధిలో నిర్వహించనున్న నగర సంకీర్తన కార్యక్రమంలో హిందూ సమాజం అందరూ పాల్గొని శ్రీరామచంద్రమూర్తి విజయయాత్రలో భాగస్వాములు కావాలని వారు కోరారు.



## నిదానమే ప్రధానమై వెళ్తున్న వాహనాలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:**
ఉదయం 9 గంటలైనా పొగమంచు దట్టంగా ఉండటంతో వాహన చోదకులు ఇబ్బందులు పడుచు న్నా రు. ఎదురుగా వస్తున్న వాహనం దగ్గరకు వస్తే గాని తెలియడం లేదు .ఇలా పొగమంచు అధికంగా ఉన్నప్పుడు వాహన చోదకులు కొ ంచెం జాగ్రత్తగా వాహనాలు నడపాల్సిన అవసరం ఎంతైనా ఉం ది.నిదానమే ప్రధానం అనే నానుడి ప్రకారం రహదారి గుండా వెళ్ళే ప్రతివాహనం చాలా నిదానంగా వెళ్ళాయి.

## ఓం శక్తి మహిళలకు
# అయోధ్య అక్షింతలు పంపిణీ

**కుప్పం, మేజర్ న్యూస్:**
హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం 200 మంది ఓం శక్తి భక్తులకు అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. పట్టణంలోని ప్యాలెస్ ఏరియాలో నెలకొని ఉండు ఓం శక్తి అమ్మవారి ఆలయం వద్ద ఓం శక్తి మాలధారణలో ఉన్న మహిళలకు అయోధ్య అక్షింతలను జనసేన నరేష్ పంపిణీ చేశారు. అయోధ్య శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా అక్షింతలు పంపిణీ చేయడం పట్ల ఓం శక్తి మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డుపై బైఠాయించి ధర్నా చేసిన అంగన్వాడీలు..



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** కార్మికుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకురాలు లక్ష్మీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో. అం గన్వాడిల సమస్యలు పరిష్కరించేంత వరకు పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు.. కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా వారి సమస్యల పరిష్కారం కోసం గత ఏడాది డిసెంబర్ 12 నుండి 40 రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె బాట పట్టారు. అందులో భాగంగా శనివారం చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అంగన్వాడి కార్యకర్తలు.ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటియూసీ, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు నాయకురాలు లక్ష్మీ మాట్లాడారు. అంగన్వాడీ కార్మికులు వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ గత 40 రోజులుగా వివిధ రకాలుగా నిరసన కార్యక్రమాలు చేపట్టి నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమ న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. ఎన్నికల పాదయాత్రలో భాగంగా తాను అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక విస్మరించారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటీయూసీ, నాయకులు అంగన్వాడి కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.



**కల్లూరు మేజర్ న్యూస్.:** ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ కుమారి, సిఐ మోహన్ రెడ్డి అన్నారు. 35వ రోడ్డు భద్రత వారోత్సవాలు భాగంగా వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో ఎం వి ఐ విజయ కుమారి మాట్లాడుతూ రాష్ట్ర రవాణా శాఖ ఆదేశాలతో జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 19వ తేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు చేపట్ట డం జరుగుతుందని ప్రతి ఒక్క వాహనదారునికి రో డ్డు భద్రత వారోత్సవాలు పైన అవగాహన కలిగించడం జరుగుతుందని అన్నారు. ఘాట్ రోడ్ మా ర్గాల్లో వాహనదారులు చాలా జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. మద్యం సేవించి, సెల్ఫోన్లో మాట్లా డుతూ రోడ్డుపైన వాహనాలు నడపరాదని వాహన దారులకు సూచించారు. ప్రతి ఒక వాహనానికి రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. మద్యం తాగి వాహనాన్ని నడిపితే ఆరు నెలల జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రవాణాశాఖ సిబ్బంది రవి, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై ప్రజాభిప్రాయ సేకరణ


కె. సంతోషరావు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షి ణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఎపిఎస్ పిడిసిఎల్) 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను సమర్పించిన ఆర్థిక ఆవశ్యకతపై ఈనెల 29 నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్సి) బహి రంగ ప్రజాభిప్రాయ సేక రణ కార్యక్రమాన్ని వీడి యో కాన్ఫరెన్స్, ఆన్లైన్ విధానంలో నిర్వహి ంచనున్నట్లు ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరె క్టర్ కె.సంతోష రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్న ంలోని ఎపిఇపిడి సిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి ఈనెల 29, 30, 31వతేదీల్లో మూడు రోజులపాటు ఏపీఈఆర్సి చైర్మన్ జస్టిస్ సి.వి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్, ఆన్లైన్ విధా నంలో ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని, ఇందులో సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి.వెంకట రామారెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఇంధన శాఖ, ఎపిఎస్పిడిసిఎల్, ఎపిఇఐ డిసిఎల్, ఎపిసిపిడిసిఎల్ అధికారులు కూడా పాల్గొం టారని తెలిపారు. అభ్యంతరదారులు తమకు సమీపం లోని ఎపిఎస్పిడిసిఎల్ సర్కిల్ కార్యాలయాల నుంచి లేదా డివిజనల్ కార్యాలయాల నుంచి ఆయా తేదీల్లో జరిగే వీడియో కాన్ఫరెన్స్ లో కోవిడ్-19 నిబంధనలను అనుసరించి పాల్గొని, టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు, అభ్యంతరాలు, అభిప్రాయాలను తెలియజేయవచ్చన్నారు. ఈనెల 29, 30, 31తేదీల్లో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు, తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు లైవ్ స్ట్రీమింగ్ లింక్ ద్వారా ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చని పేర్కొన్నారు.

## దహన క్రియలకు ఆర్థిక సహాయం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం మండలంలోని నిలువరాళ్ళక మ్మపల్లి పంచాయితీ పడమర ఆది ఆంధ్ర వాడకు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త అంజయ్య భార్య దేశమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దేశమ్మ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను స్థానిక వైఎస్ఆర్ సిపి నాయకుల ద్వారా పంపించి తన మానవత్వం చాటుకున్నారు. ఈసందర్భంగా సాయి మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి గ్రామాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీలకతీతంగా ఏ కష్టమొచ్చినా అండగా నిలుస్తారన్నారు యువనాయులు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దేశమ్మ కుటుంబానికి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ప్రసాద్, గ్రామస్థుల సమక్షంలో ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.


ఆర్థికసాయం అందచేస్తున్న దృశ్యం

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

కార్వేటినగరం, మేజర్ న్యూస్: కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీ గ్రామ సర్పంచి భారతి, ధన శేఖర్ రాజు వారి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ మాట్లాడుతూ భక్తులు ప్రజలు వారింట్లో జరిగే శుభకార్యాలు పుట్టినరోజు, పెళ్లిరోజు ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శనివారం ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పా టు చేసే అవకాశాన్ని ఉపయోగిం చుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


అన్నదానం చేస్తున్న దృశ్యం

## పెరటి కోళ్లు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పెరటి కోళ్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వెదురుకుప్పం ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ తెలిపారు. శనివారం వెదురు కుప్పం వెలుగు కార్యాలయంలో ఏపి ఎం కవిత ఆధ్వర్యంలో పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సబ్సిడీ రూపంలో పంపిణీ చేస్తున్న పెరటి కోళ్లను లబ్ధిదారులు వినియోగి ంచుకో వాలని కోరారు. జడ్పిటిసి సభ్యులు చలం పాల్యం సుకుమార్, స్థాని క సర్పంచ్ శిల్ప, కోఆప్షన్ సభ్యులు వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### ధరలకనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని డిమాండ్

# ఉద్యమం తీవ్రతరంచేస్తామని హెచ్చరిక


ధర్నా చేస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలు

**కార్వేటినగరం( మేజర్ న్యూస్):** ధరలకు అనుగుణంగా అంగన్వాడి కార్యకర్తలకు హెల్పర్లకు వేతనాలు పెంచాలని గత 40 రోజుల నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడీల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష వైఖరిని తప్పుపడుతూ స్థానిక ఎంఎంపీడీవో కార్యాలయం నుంచి గాంధీ విగ్రహం నుంచి గా ంఢ్ల మెట్ట కూడలి ర్యాలీ నిర్వహించి అనంతరం రాస్తారోకో నిర్వహించారు. మండల సిఐటియు, ఏఐటీయూసీ మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని సుప్రీం కోర్టు తీర్పు గ్రాట్యుటీ అంగన్వాడీలకు అమలు చేయాలని, ఇప్పటివరకు ప్రభుత్వం చర్చల్లో అంగీకరించిన వాటిని జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లక్ష మంది అంగన్వాడీ కార్యకర్తలకు తీవ్ర అన్యాయం చేస్తూ, మహిళా పక్షపాతైన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభించే నైతిక అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదని విమర్శించారు. ఒక్కరోజు కోసం భోగి మండపం నిర్మాణానికి రెండు కోట్లు ఖర్చుపెట్టి ప్రజాధనాన్ని మంచినీళ్లుగా ఖర్చుచేస్తూ, అంగన్వాడీ వేతనాలు పెంచాలనేసరికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులులేవని సాకు చెప్పడం అన్యాయమన్నారు. 33 మంది సలహాదారులకు నెలకు మూడున్నర లక్షలు చొప్పున వేతనాలు చెల్లించేందుకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఎంపీల వేతనాలను 50వేల నుండి 4లక్షలకు పెంచుకొని, అట్టడుగున ప్రజలకు నేరుగా సేవ చేసే అంగన్వాడీలకు వేతనాలు పెంచలేమని మంత్రులు చెప్పడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. ఐదేళ్ల కాలంలో కరెంటు చార్జీలు 14 సార్లు, పెట్రోలు డీజిల్ ధరలు 22 సార్లు పెంచిన ప్రభుత్వానికి చిరు ఉద్యోగుల వేతనాలు ఎందుకు పెంచరని ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మమత, యువరాణి, రాణి, జీవ, ఉమా, కార్వేటినగరం, వెదురు కుప్పం మండలాలు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికైన చారాల విద్యార్థి



చౌడేపల్లి, మేజర్ న్యూస్:మండలంలోని చారాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కె.యువతేజ్ నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ స్కీమ్ కు ఎంపికైనట్లు పాఠ శాల ప్రధానోపాధ్యాయులు టి.నరసింహులు తెలిపారు. ఈ స్కాలర్ షిప్ ద్వారా ఏడాదికి 12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలు స్కాలర్ షిప్ అందుకోనున్నాడు.ఈ సందర్భముగా సదరు యువతేజ్‌ను ఉపాధ్యాయ బృందం, పాఠశాల అభివృద్ధి కమిటి అభినందించారు..

## సీసీరోడ్డు నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీపీ


సీసీ రోడ్లను పరిశీలిస్తున్న ఎంపీపీ

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్ :** కార్వేటినగరం మేజర్ పంచాయతీ టీవీఎం స్ట్రీట్ మండల గ్రాంట్ ఎనిమిది లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు ఎంపీపీ లతా బాలాజీ పరిశీలించారు. సందర్భంగా మాటాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణస్వామి మండలాన్ని దత్తత తీసుకుని అన్ని విధాల అభివృద్ధి చేశారని తెలిపారు. సిమెంట్ రోడ్ల నిర్మాణం మురికి కాల నిర్మాణం పాఠశాల అభివృద్ధి, చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, మాజీ ఎంపీటీసీ సభ్యులు మురుగయ్య వార్డు సభ్యులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ ను కలసిన ఎగువ మత్యం గ్రామస్థులు


మురళీమోహన్‌ను సన్మానిస్తున్న ఎగువ మత్యం గ్రామస్తులు

**ఐరాల, మేజర్ న్యూస్ :** పూతలపట్టు నియజక వర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కలికిరి డాక్టర్ మురళీ మోహన్ ను శనివారం ఉదయం చిత్తూరు ఆయన నివాసంవద్ద తవణంపల్లి మండలం ఎగువ మత్యం దళిత వాడకు చెందిన దళితులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామంలో రాజీకీయా పరిస్థులు గురించి అడిగి తెలుసుకున్నారు.తరువాత మురళీ మోహన్‌ను శాలవ కప్పి సత్కరించారు.

## సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన తుడా చైర్మన్

**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** సూర్య దినపత్రిక నూతనంగా రూపొందించిన చంద్రగిరి నియోజకవర్గం క్యాలెండర్ను తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి శనివారం చంద్రగిరిలో క్యాలెండర్ ను ఆవిష్కరించిన తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక క్యాలెండర్ ను రంగురంగులతో రూపొందించడం సంతోషకరమని చెప్పారు. ఈ క్యాలెండర్ లో తిధి నక్షత్రాలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. సూర్య క్యాలెండర్ చాలా బాగున్నదని కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తుడా చైర్మన్ తదితరులు

# ఎన్నికల నిబంధనల పక్కాగా అమలు

**అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు...చట్టం దృష్టిలో అందరూ సమానమే చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరు**

**ఎన్నికలలో ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పక్షపాతంగా పని చేయాలి...ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి**

**నెలవారీ నేర సమీక్షా సమావేశంలో డిఐజి ఆర్.ఎన్.అమ్మి రెడ్డి**



తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్ ..ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులందరూ ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నిష్పత్తిపాతంగా ఎన్నికల నిబంధనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్ ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. శనివారం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సావేరి అతిథి గృహం సమావేశ మందిరంలో జిల్లా పోలీస్ అధికారులతో అనంతపురం రేంజ్ డీఐజీ ఆర్.ఎన్. అమ్మిరెడ్డి, జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం రేంజ్ డీఐజీ మాట్లాడుతూ ప్రస్తుతం నడుస్తున్న ఈ మూడు నెలలు అత్యంత క్లిష్టమైన రోజులు అనీ, మనం అప్రమత్తంగా ఉండకపోతే అందరూ సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందిన్నారు. ముఖ్యంగా సమస్యలు ఎక్కడ నుంచి ఉత్పన్నం అవుతున్నాయో తెలుసుకొని సకాలంలో పరిష్కరించుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి శాంతియుతంగా ఎన్నికలు జరిపించేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దానికి అనుగుణంగా తీసుకోవాల్సిన చర్యలను సమాయత్తం కావాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్న గ్రామాలు, వార్డులను ప్రతిరోజు అధికారులు సందర్శించి, స్థానికులతో సమావేశమై ముందస్తు సమాచారాన్ని సేకరించి ఎన్నికల నియమావళిని వివరించాలన్నారు. స్టేషన్ హౌస్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ స్టేషన్ల భౌగోళిక స్థితిగతులను తెలుసుకొని శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించే విధంగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. అమాయక ప్రజలను అనవసరంగా ఎన్నికల కేసులలో ఇరికించవద్దు. పాత ఎన్నికల ట్రబుల్ మాంగర్స్ ను బైండోవర్ చేసి తరచుగా కౌన్సిలింగ్ నిర్వహిస్తూ ఉక్కు పాదం మోపి వారిని నిలువరించాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో, విధులలో ఏ అధికారి లేదా పోలీసు సిబ్బంది పక్షపాతంతో వ్యవహరించకూడదు. పోలింగ్ స్టేషన్ లో ఏ అక్రమాలు జరిగినప్పుడు లేదా జరుగుతున్నట్టు తెలిస్తే మౌనం వహించకూడదన్నారు. ఎన్నికల నిబంధనలు విధులను ఉల్లంఘించిన అధికారులు సిబ్బంది పైకేంద్ర ఎన్నికల సంఘం కటిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. అలాగే ఎన్నికల విధులలో పోలీసులు వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు, పని చేయకూడదు. ఎన్నికల నియమావళిని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓటర్లను ప్రభావితం చేయడం లేదా ప్రలోభాలకు గురి చేయడం వంటి ఎలాంటి ఘటనలు కూడా జరగకుండా పోలీసులు భాద్యత వహించాలన్నారు. ఎన్నికల ఏ ఒక్క చిన్న పొరపాటు జరిగినా ఎన్నికల నియమావళి ప్రకారం శాఖ పరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పోలీసుల సమిష్టి కృషి ఫలితంగా గత ఏడాది కంటే పలు నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ముందస్తు సమాచారం, సమిష్టి కృషి, సమన్వయంతో అసాంఘిక శక్తులను అణచి వేయడంలో సత్ఫలితాలను పొందామన్నారు. కోడి పందాలు, గంజాయి, మద్యం,నాటుసారా అక్రమ రవాణను నియంత్రించామన్నారు. ఇదే స్ఫూర్తిని రాబోయే రోజుల్లో కూడా చూపి, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఎన్నికల దృష్ట్యా తుపాకుల లైసెన్సులను కలిగిన వారిని క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని, వాటిని రెవెన్యూ రికార్డులతో సరిపోల్చి నిబంధనల ప్రకారం సీజ్ చేయలని, లైసెన్సుడ్ ఆయుధాలను వెంటనే పోలీస్ స్టేషన్ల డిపాజిట్ చేయించుకుని ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నంతవరకు భద్రపరచాలన్నారు. ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో సమస్యలు సృష్టించే వ్యక్తులను గుర్తించి వారిలో సత్ప్రవర్తన వచ్చేందుకు వారిని బైండోవర్ చేయాలన్నారు. సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకోవాలని, గ్రామ, వార్డు స్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపరుచుకునీ ఏదైనా సమస్యలు ఉంటే చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల దృష్ట్యా డీఎస్పీలు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, తగిన పోలీస్ సిబ్బందిని నియమించి సమర్థవంతంగా తనిఖీలను నిర్వహించి ఎలాంటి అక్రమ రవాణాకు తావు లేకుండా కట్టడి చేయాలన్నారు. గంజాయి, నాటుసారా అక్రమ రవాణకు పాల్పడే వ్యక్తులను గుర్తించి, వారిపై పి.డి.యాక్ట్ నమోదు చేయాలని, వివిధ పోలీసు స్టేషనుల్లో చెడు నడత కలిగిన వ్యక్తులపై ఉన్న హిస్టరీ షీట్లును పరిశీలించి, అవసరమైన వ్యక్తులపై నిఘా ఉంచేందుకు వారి హిస్టరీ షీటులను కొనసాగించాలనీ అన్నారు. సంబంధించిన ప్రతిపాదనలను పంపాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోక్సో కేసుల్లో పోలీసు అధికారులు సమగ్ర దర్యాప్తు, సాక్ష్యాలు సేకరణ, సాంకేతిక నైపుణ్యం, ప్రాసిక్యూషను విచారణపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి, కేసులను నిరంతరం పర్యవేక్షించి, సమీక్షించి ముద్దాయిలకు శిక్షపడుటలో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. గత ఏడాది దర్యాప్తులో ఉన్న కేసుల్లో ఎక్కువ కేసులను వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేసినందుకు, ఆస్తికి సంబంధించిన కేసులను ఎక్కువగా చేధించినందుకు, నాన్-బెయిలబుల్ వారెంట్లు ఎక్జిక్యూషన్ చేసినందుకు గాను, బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ చేయడంలో, కేసులను ఛేదించడంలో, శాంతి భద్రతలను కాపాడుటలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకంగా ప్రశంసా పత్రాలను అందజేసి అనంతపురం రేంజ్ డీఐజీ, జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకటరావు, లా అండ్ ఆర్డర్ కులశేఖర్, నేర విభాగం విమలకుమారి, సెబ్ రాజేంద్ర, ట్రైనీ ఐపిఎస్ పాటిల్, దేవరాజ్ మనీష్, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు ప్రశంసా పత్రాలు అందుకున్న సిబ్బంది పాల్గొన్నారు

## ఐదువేల టెట్రా ప్యాకెట్లు పట్టివేత
## ఇద్దరు నిందుతుల అరెస్టు

గంగవరం మేజర్ న్యూస్ .. ఐదు లక్షల విలువచేసే ఐదువేల కర్ణాటక టెట్రా ప్యాకెట్లు ఒక ఓమ్ని కారును పట్టుకొని ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు పలమనేరు డీఎస్పీ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా ఎస్పీ ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాకు అందిన సమాచారంతో మరియు స్వీయ పర్యవేక్షణలో గంగవరం సిఐ కృష్ణమోహన్, ఎస్సై ప్రతాప్ రెడ్డి తన సిబ్బంది నిర్వహించిన తనిఖీలో కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం అక్రమంగా రవాణా అవుతుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం మండలం పరిధిలోని బెంగళూరు చెన్నై జాతీయ రహదారి పత్తికొండ సమీపంలోని బస్ స్టాప్ వద్ద వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం బెంగళూరు వైపు నుండి ఒక మారుతి ఓమ్ని కారు వస్తుండడం గమనించి దాన్ని తనిఖీ చేయగా అందులో కర్ణాటక మద్యం అట్ట బాక్సులు ఉన్నాయని దానితో వారిని విచారించగా మండలంలోని పి.కురప్పల్లి గ్రామానికి చెందిన గిరి యొక్క ఆదేశాల మేరకు బెస్తగాని పల్లెకు చెందిన కేశవులు, కురపల్లెకు చెందిన గంగాధర్ లు కలిసి గిరి యొక్క మారుతి ఓమ్ని వాహనంలో గిరికి పరిచయం ఉన్న కర్ణాటక రాష్ట్రంలోని నంగిలీలోని దీపిక క్యాషియర్ అయిన శేఖర్ ద్వారా కేశవులు,గంగాధర్ లు మద్యం ను ఓమిని వాహనంలో పసుపత్తూరు,మాడి, నిడుగుంట, గ్రామాల మీదుగా అక్రమ రవాణా చేసి వాటిని కురపల్లి గ్రామానికి చెందిన బాబు,నాయిని చెరువుకి చెందిన మణి, పత్తికొండకు చెందిన వెంకట్రామయ్య, మరియు బైరెడ్డిపల్లి మండలం లక్కన పల్లెకి చెందిన నందకుమార్లకు తెచ్చి ఇవ్వగా వారు ఆ మధ్యలో పసుపత్తూరు, పత్తికొండ,లక్కనపల్లి పరిసర ప్రాంతాల్లో ఎక్కువ ధరకు అమ్మి సులభ మార్గంలో డబ్బు సంపాదించే వారిని అలాగే శుక్రవారం రాత్రి గిరి యొక్క ఆదేశాల మేరకు కేశవులు, గంగాధర్లు కలిసి గిరి యొక్క ఓమ్ని వాహనంలో కర్ణాటక రాష్ట్రం నంగలే బార్డర్లో గల దీపిక వైన్ షాప్ లో శేఖర్ ద్వారా 90ఎంల్ టెట్రా ప్యాకెట్లు కొనుగోలు చేసి వాటిని ఓమినిలో లోడ్ చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కు అక్రమ రవాణా చేస్తుండగా పట్టు పడడం జరిగిందన్నారు. అక్రమ రవాణాకు ఉపయోగపడిన ఓమ్ని వాహనంను సీజ్ చేసి గిరి, కేశవులను అరెస్టు చేసి మద్యంను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో మిగిలిన ముద్దాయిల కోసం గాలింపు జరుగుతుందనివారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు.

### జీడి నెల్లూరు అభ్యర్థిగా నారాయణస్వామిని ప్రకటించాలి

తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్ ..జీడీ నెల్లూరు నియోజకవర్గం అభివృద్ధికి బాటలు వేసి స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాదరణ పొందిన డెప్యూటీ సీఎం కె. నారాయణస్వామిని తమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలన్న ఆ నియోజకవర్గం పార్టీ నేతలు స్పష్టంచేశారు. శనివారం ప్రెస్ క్లబ్లో లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేసీఎస్ కన్వీనర్ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సుకుమార్ మాట్లాడారు. జీడీ నెల్లూరులో నున్న ఆరు మండలాలలో అధికంగా దళితులు ఉన్నారని, అరవ దళితులు 90 శాతం ఉన్నారని ఎమ్మెల్యే అభ్యర్థిగా నారాయణస్వామి అయితే. విజయం సుసాధ్యమవుతుందని తెలిపారు. నియోకవర్గంలో పెత్తందారులకు, పేదవారికి మధ్య జరిగే యుద్ధంలో పేదవారి ప్రక్కన నిలిచే వ్యక్తి నారాయణస్వామి అని, దీంతో పెత్తందార్లు నారాయణస్వామిని జీర్ణించుకోలేక వ్యతిరేకత చాటుతున్నారని తెలిపారు. పార్టీ అధిష్టానం ఈ జీడీ నెల్లూరు అభ్యర్థి నిర్ణయంలో పునరాలోచించి అభ్యర్థి మార్పుకు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గంలోని ప్రజలు, పార్టీ నేతలు కోరుకుంటున్నారని తెలియజేశారు. నారాయణస్వామిని చిత్తూరు అభ్యర్థిగా ప్రకటించడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ మురళీరెడ్డి, నాయకులు దొరస్వామిరెడ్డి, మునస్వామి పాల్గొన్నారు.

# అవయవ దానంపై ప్రజలకు చైతన్యం రావాలి




తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ .. అవయవ దానం పై ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలని పలువురు వ్యక్తులు ఉద్ఘట్టించారు. శనివారం తుడా రోడ్డు లోని సంకల్ప సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అవయవ దానంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ వి కుమార్ విచ్చేసి మాట్లాడారు. రెండు రోజుల క్రితం స్విమ్స్ ఆసుపత్రిలో బ్రెయిన్ డెడ్ కు గురైన హేమ కుమార్ అనే యువకుడు అవయవాలు దానం చేయడం ద్వారా నలుగురు రోగుల ప్రాణాలను కాపాడగలిగామన్నారు. చెన్నై బెంగళూరు హైదరాబాద్ వంటి మహానగరాలకే పరిమితమైన అవయవ దానం మార్పిడి శస్త్ర చికిత్సలను నేడు తిరుపతి లోని స్విమ్స్ ఆసుపత్రుల్లోనే విజయవంతంగా నిర్వహించడం అభినందనీయం అన్నారు. గతంలో కోటీశ్వరులకు మాత్రమే అవకాశమున్న అవయవ మార్పిడిని, రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్యులకు సైతం ఉచితంగా అందించగలుగుతున్నామన్నారు. అవయవదానంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మోహన్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ భాను మాట్లాడుతూ అవయవ దానంపై ప్రతి ఒక్కరు ఆహ్వాన కల్పించేందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అవయవ దానం పై అపోహలను విడనాడి, అవయవ దాతతో పాటు కుటుంబ సభ్యులు కూడా అవగాహన పెంచుకోవాలన్నారు. అప్పుడే ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎదుట వారికి పునర్జన్మ కల్పించేందుకు సహాయపడగలమన్నారు. శ్వేతా మాజీ సంచాలకులు భూమన్ మాట్లాడుతూ కుల మతాలు అవయవదానానికి అడ్డంకి కాదన్నారు. అవయవదానం ద్వారా తాము మరణించిన నలుగురిని బతికించేందుకు సహాయపడగలమని గుర్తు చేశారు. అవయవ దానం అనేది పురాణాల నుంచి ఉందని, %ఎ% కర్ణుడు గణేశుడు భక్తకన్నప్ప బలి చక్రవర్తి వంటి వారు ఇందుకు ఆదర్శమని గుర్తు చేశారు. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో కూడా అపోహల్కు చోటు ఇవ్వడం సరైనది కాదన్నారు. అవయవ దానం పై చైతన్యం కలిగించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా విస్తృత ప్రచారం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంకల్ప ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బండ్ల నాగేశ్వర్, మేనేజింగ్ డైరెక్టర్ నాగరాజు కుమార్, డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, డాక్టర్ ఆనంద్, సంకల్ప ఆస్పత్రి డైరెక్టర్ ప్రేమ్, వైద్యులు తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, కార్యదర్శి జగన్నాథం, బెల్లంకొండ సురేష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



### కాణిపాకం లో
### స్వచ్ఛ తీర్థం-ఆలయ శుద్ధి కార్యక్రమం

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ఆదేశాలు మేరకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో నిర్వహిస్తున్న స్వచ్ఛ తీర్థం ఆలయ శుద్ధి కార్యక్రమంలో భాగంగా కాణిపాకంలో 6వ రోజు శనివారం .అరగదాంభి కా కల్యాణ మండపం, ఛైర్మెన్ ధర్మేట రీ, సము దాయం, బస్టాండ్, తదితర ప్రాంతాలలో పరిశుభ్రత చేశారు. ఈకార్యక్రమములో ఎఈఓ లు ఎస్వీ కృష్ణారెడ్డి, శానిటేషన్ ఇన్ స్పెక్టర్ తిరుమల గిరిబాబు,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధికి విరాళం

కార్వేటినగరం (మేజర్ న్యూస్): కార్వేటినగరం మండలం సిడి కండిగ పంచాయతీ చెందిన మాజీ సర్పంచ్ కీర్తిశేషులు సుబ్రహ్మణ్యం వారి కుటుంబ సభ్యులు సినీ డైరెక్టర్ ఆకుల శివ ఆ పంచాయతీలో ఉన్న వడ్డీ ఇండ్లు గ్రామానికి చెందిన మొగిలమ్మ నిర్మాణానికి 20 వేల రూపాయలు ఆర్తికి సహాయం అందజేశారు. అదేవిధంగా గ్రామాల ఆలయాల అభివృద్ధికి దాదాపు మూడు లక్షల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి సుబ్రహ్మణ్యం శెట్టి 30 సంవత్సరాలు పాటు సర్పంచ్ గా పనిచేసి తమ సొంత పొలాన్ని అమ్మి గ్రామ అభివృద్ధికి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు సర్పంచ్ ఆకుల మంగమ్మ, డైరెక్టర్ ఆకుల గోపి, ఆకుల రాజగోపాల్ ఆకుల చంద్రశేఖర్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కృత్తిక పూజలు



**కార్వేటినగరం (మెజర్ న్యూస్):** కార్వేటి నగరం మేజర్ పంచా యతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఉదయం ఆల యంలో అభిషేక ప్రత్యేక పూజలు ని ర్వహించారు. ఆలయం దర్శించుకు న్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంప్లాయిమెంట్ సేవలు ఇకపై ఆన్‌లైన్‌లో



తిరుపతి కలెక్టరేట్ మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లోని అ న్ని జిల్లాల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలు/ మోడల్ కెరీర్ సెంటర్లు ఇంటర్నెట్ సెంటర్లు/ మొబైల్ ద్వార కూడా పొంద వచ్చును ప్రస్తుతం అందుతున్న సేవలన్నింటిని భారత ప్రభుత్వ నేషనల్ కెరీర్ సర్వీస్ ( ఎన్సీఎస్) పోర్టల్ తో ఆన్లైన్ లో అనుసంధా నిం చడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకట రమణా రెడ్డి తెలిపారు. అందుకు సంబంధించిన పోస్టర్ ను శనివారం స్థాని క కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్, తిరుపతి వారు ఆవిష్కరి ంచారు. ఈ ఆన్‌లైన్ సేవలు ఎంప్లాయి మెంట్ రిజిస్ట్రేషన్, రె న్యువల్, అదనపు అర్హతలు నమోదు సులభ రీతిన ద్వారా న మోదు చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్లో దంఖాస్తు చేసిన యెడల వారికి లాగిన్ వివరాలు, తాత్కాలిక రిజి స్ట్రేషన్ నెంబర్ వెంటనే ఎస్సెమ్మెస్ ద్వారా పండం జరుగుతుం దని, సంబంధిత జిల్లా అధికారి వారి అభ్యర్థనను ఆమోదించిన తర్వాత వారికి ఎస్సెమ్మెస్ ద్వారా రిజిస్ట్రేషన్ నెంబర్ తెలియ జేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు ఎంప్లాయిమెంట్ కా ర్డ్ ను లాగిన్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. స ందేహాలకు జిల్లా ఎంప్లా యి మెంట్ అధికారి ఫోన్ 94414 60041 నెంబర్ కు సంప్రదించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ ఆఫీసర్ శ్రీ పెంచల కిషోర్ గారు మరియు , సబ్ - ఎంప్లాయిమెంట్ అధికారి, తిరుపతి శ్రీ ఎస్ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు

## వన వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో న వేణుగోపాలస్వామి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని దేవరగుడిపల్లి-ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామిని శనివారంప్రత్యేకంగా అలంక రించి పూజలు చేశారు. స్వామి వారికి పాలాభిషేకం చేశారు. భ క్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.ఆంజనేయ స్వామివిగ్రహానికి భక్తులు పూజలు చేశారు.

# రాయలసీమ నవలల్లో సామాజిక జీవనం ప్రతిఫలిస్తుంది

### ఆచార్య ఆర్.చంద్ర శేఖర్ రెడ్డి



మాట్లాడుతున్న అచార్య ఆర్. చంద్రశేఖర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ : రాయలసీమ నవలల్లో సామాజిక జీవనం ప్రతిఫలిస్తుందిఅని ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సెనేట్ హాల్లో ప్రసిద్ధ సాహితీవేత్త తల్లం పుల్లన్న గుప్త ధర్మనిధి ఉపన్యాసం జరిగింది. ఈ సదస్సులో రాయలసీమ నవలా సాహిత్యం-విశిష్టత' అనే అంశంపై ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి ప్రసంగించారు. విమర్శ అనే నిష్ఠూరమైన ప్రక్రియను ఎంచుకొని 50ఏళ్లుగా కొనసాగిస్తున్నానని, ప్రాంతీయ సాహిత్య అధ్యయనం విశ్వవిద్యాలయాల్లో ప్రవేశపెట్టే క్రమంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్ననాన్నరు. తెలంగాణ వారు ప్రాంతీయ సాహిత్య అధ్యయనంలో ముందున్నారని, ఆలస్యంగా నైనా రాయలసీమ సాహిత్యంపై పరిశోధన మొదలైందని తెలిపారు. రాయలసీమ నుండి సుమారు వేయి నవలలు వచ్చాయన్నారు. అందులో తొలి తెలుగు నవల శ్రీరంగరాజు చరిత్ర రాయలసీమ నుండి వచ్చిందన్నారు. స్వాతంత్ర్యానికి ముందు కేవలం మూడు నవలలు మాత్రమే వున్నాయనే వాదాన్ని రాయలసీమ యువ పరిశోధకులు ఖండిస్తూ, 50 పైన నవలలు స్వాతంత్ర్యానికి ముందే వచ్చాయని నిరూపించారు. తొలి తెలుగు నవలా రచయిత్రి దేవమణి సత్యనాథన్ (లలిత నవలా రచయిత్రి)రాయలసీమ ప్రాంతమని, పొదిలి నాగరాజు నిరూపించారని తెలిపారు. రాయలసీమ నవలల్లో వ్యాపార ధోరణి లేదని, సమాజాన్ని అంటిపెట్టుకుని వుండే నవలలే అధికమన్నారు. రాయలసీమ ప్రాంతం నుండి వచ్చిన హిమజ్వాల, కుసుమ ధర్మ పరాగం వంటివి రాయలసీమ అస్తిత్వాన్ని ప్రతిఫలించవని, ముద్ర, శప్తభూమి, కొండపొలం, పెన్నేటి మలుపులు వంటివి రాయలసీమ జీవన శకలాలన్నారు. రాయలసీమ నుండి వచ్చిన సభా, రాజారాం, ఇనాక్, రాసాని, నామిని, బండి నారాయణస్వామి, శాంతి నారాయణ, రెడ్డప్ప రెడ్డి వంటివారు ప్రపంచ స్థాయి రచయితలని, వెనుక బడిన రాయలసీమ ప్రాంతం వారు కావడం వల్ల తగినంత ప్రచారం రాలేదన్నారు. రాయలసీమ నవల అసమానతలను, రుగ్మతలను ప్రశ్నించడం అప్పటి నుండి ఇప్పటి వరకు కొనసాగుతున్నదన్నారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ ప్రధాన వక్తను పరిచయం చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో ఆచార్యులు పేటశ్రీ, మేడిపల్లి రవికుమార్, మునిరత్నం, దామోదర నాయుడు, భక్తవత్సల రెడ్డి, తమటం రామచంద్రారెడ్డి, వి ఆర్ రాసాని పాల్గొన్నారు. డా? సునీల్ కుమార్ అతిథులను ఆహ్వానించగా, డా? అశోక్ వందన సమర్పణ చేశారు. విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

# వాకర్స్‌కి అయోధ్య అక్షింతలు పంపిణీ




తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్ :లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి 7 హిల్స్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన స్వామి వారి అక్షింతలు, చిత్రపటాలు, కరపత్రాలను ప్రకాశం మున్సిపల్ పార్కులో శనివారం వాకర్స్, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామచంద్రలు దివ్య రూపాన్ని మరింత ఆధ్యాత్మిక శోభతో నూతన ౦ందిర నిర్మాణం భారతదేశం గర్వపడేలా తీర్చిదిద్దినారని, దీనికి సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ అయోధ్య రాములు అక్షింతలు ప్రతి ఇంటికి పంపిణీ కార్యక్రమంలో భాగంగా తిరుపతిలోని ప్రతి ఒక్కరికి అందించామని, 22న రాములవారి విగ్రహ ప్రతిష్ట తరువాత ఈ పవిత్ర అక్షంతలను వారు శిరస్సుపై వేసుకోవాలని తెలియజేశారు. శ్రీరామదూత పొనగంటి భాస్కర్ మాట్లాడుతూ అయోధ్యలో 22న శ్రీరాముని ప్రాణ ప్రతిష్టతో జరిగే కార్యక్రమాని జయప్రదం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్రతి ఇంటి వద్ద శ్రీరామ జ్యోతిని వెలిగించాలని, దీపావళి పండుగ లాగ జరుపుకోవాలని కోరారు. శ్రీరాముని పాలన మళ్ళి రావాలని అందరూ ప్రార్థించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి బెల్లంకొండ సురేష్, ప్రకాశం పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, గోపినాథ్, సుబ్బయ్య, భక్తవత్సలం, కేశవులు, మునిబాబు, రామారావు పాల్గొన్నారు.

# ప్రారంభానికి భవానినగర్ రోడ్డును సిద్ధం చేయండి
### కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:నగర అభివృద్ధిలో భాగంగా కార్పొరేషన్ ఆధ్వర్యంలో టిటిడి పరిపాలనా భవనం ఆనుకుని ఉన్న భవాని నగర్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టి త్వరలో ప్రారంభానికి సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. భవానీనగర్ వద్ద జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను శనివారం నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టీటీడీ పరిపాలనా భవనం ప్రహరి గోడను ఆనుకొని భవానీనగర్‌రైల్వే కాలనీ వైపుగా 500 మీటర్ల పొడవుతో వెలుతున్న కాలువపై రోడ్డును నిర్మించామన్నారు. ఈ రహదారి పూర్తి అయితే చుట్టు ప్రక్కల చాలా ప్రాంతాలకు ప్రజలకు సౌకర్యవంతమైన రహదారిగా ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే కాలువను పటిష్టంగా నిర్మించి, దానిపై స్లాబ్ ను వేయడంతో బాటు సిసి రోడ్డు పనులు కూడా పూర్తి అయినట్లు తెలిపారు. లైటింగ్ ప్రక్రియ దాదాపు పూర్తి అయ్యిందన్నారు. ఇక రోడ్డుపై రెడియం స్టిక్కర్లు, దర్మో ప్లాస్ట్ లైన్స్ వేయడంతో పూర్తి అవుతుందన్నారు. అన్ని పనులు పూర్తి చేసి రోడ్డు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, కాంట్రాక్టర్ సహాన్ వున్నారు.



# పచ్చ పత్రికల దగ్ధం.. వైయస్సార్ విద్యార్థి నిరసన



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఎల్లో మీడియా తప్పుడు రాతలను నిరసిస్తూ ఆ పత్రిక పత్తులను యూనివర్సిటీ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం దగ్ధం చేసి వైయస్సార్ సిపి విద్యార్థుల విభాగం నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ విజయవాడలో నిన్న జరిగిన అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరణకు లక్షల మంది ప్రజలు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట ఆవిష్కరణకు తరలి వచ్చారన్నారు. అది చూసి చంద్రబాబు ఓర్వలేక పచ్చ పత్రికలలో తప్పుడు రాతలు రాసి నగరంలో నరకం ట్రాఫిక్ సమస్యలు అని ఎత్తి చూపించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.ఇలాంటి నీచమైన రాజకీయం చేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.పచ్చ పత్రికలను రాష్ట్రంలో బహిష్కరించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. అలాగే తప్పుడు రాతలతో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలు నమ్మరన్నారు.తప్పుడు రాతలు రాస్తున్న యాజమాన్యాలకు చంద్రబాబుకు దళితు లుతొందర్లోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. దళితుల పైన తప్పుడు రాతలు రాపిస్తూ ఉంటే చూస్తూ ఊరుకునేది లేదని, 2024లో టీడీపీకి దళితులందరూ కూడా బుద్ధి చెప్పే రోజు దగ్గరే ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు యుగంధర్, సుకుమార్, ముని, నరేష్, శివ, శీను, బోస్ రణదీప్, మనోజ్, అజిత్, శేషు, దేవా పాల్గొన్నారు.

### తొట్టంబేడు మండలంలో

# జనసేన పార్టీ ఇంటింటికీ ప్రచారం



జనసేన పార్టీ కార్యక్రమంలో ఆ పార్టీ నేతలు

తొట్టంబేడు, మేజర్ న్యూస్: తొట్టంబేడు మండలం బోనుపల్లి పంచాయతీలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమాలు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు. పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించడం జరిగింది. మరియు ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికలల్లో జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో ఒక్క స్ట్రీట్ లైట్లు కూడా ఈ 5 సం. ల్లో వేయలేదని, డ్రైనేజ్ కాలువలు లేవని, ఎలాంటి అభివృద్ధి జరగలేదని, చదువుకున్న యువత ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, తోట గణేష్, రవి కుమార్ రెడ్డి, జ్యోతి రామ్, నాయకులు శారద, లక్ష్మి , రాజ్య లక్ష్మి, కవిత, హేమంత్ గౌడ్, గురవయ్య, చిన్న మునయ్య, రాజేష్, సురేష్, జనసైనికులు, దినేష్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 3 నుండి 5 వరకు శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు

తిరుమల, మేజర్‌న్యూస్:టీటీడీ ఆధ్వర్యంలో తిరుమలలోని ఆస్థానమండపంలో ఫిబ్రవరి 3 నుండి 5వ తేదీ వరకు శ్రీ వేంకటేశ్వర ధార్మిక సదస్సు జరుగనుంది. దేశవ్యాప్తంగా గల మఠాలు, పీఠాలకు చెందిన స్వామీజీలతోపాటు భావసారూప్యం గల సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు విచ్చేయనున్నారు. ఈ సదస్సును సజావుగా నిర్వహించేందుకు సీనియర్ అధికారులతో టీటీడీ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆయా పీఠాధిపతులు, మఠాధిపతులు, స్వామీజీలకు సంబంధించిన ఏర్పాట్లను ఈ కమిటీలోని అధికారులు పర్యవేక్షిస్తారు.

## భాష్యం- హరిబాబు నాయుడు భౌతిక కాయానికి నివాళులు



ఐరాల, మేజర్ న్యూస్:పూతలపట్టు మండలం, చిగరపల్లెమిట్ట పోటుకనుమ గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన ఐరాల నాంపల్లె ప్రభుత్వం పాఠశాలో ప్రధానోపాధ్యాయుడు భాష్యం హరిబాబు నాయుడు భౌతిక కాయంను పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళి మోహన్ సందర్శించి నివాళులు అర్పించారు. మృదు స్వభావి, ఉత్తమ ఉపాధ్యాయుడుగా పేరు తెచ్చుకున్న భాష్యం హరిబాబు నాయుడు మృతి చేందిన వార్త తెలుసుకున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కలికిరి మురళిమోహన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భాష్యం హరిబాబు నాయుడు కుటుంబంను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్, ఐరాల మండలం అధ్యక్షుడు గిరి ధర్ బాబు, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## శ్రీవారి సేవలో పలువురు సినీ ప్రముఖులు

తిరుమల, మేజర్ న్యూస్:తిరుమల శ్రీవారిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ సినీ నటుడు హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, ప్రముఖ సినీ గాయని సునీత, ప్రముఖ యాంకర్ సుమ కనకాల, రోషన్ కనకాలలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





# ఎంపీ ఎన్నికనూ రద్దు చేయాలి

**దొంగ ఓట్ల ప్రధాన సూత్రధారులను ఎన్నికల కమిషన్ గుర్తించాలి**

**సహకరించిన ప్రతి అధికారిపై చర్యలు తీసుకోవాలి : తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు డిమాండ్**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

2021లో తిరుపతి లోక్సభ ఉప ఎన్నికల్లో భారీగా దొంగ ఓట్లు నమోదు జరిగిందని, దొంగ ఓట్లను గుర్తించిన కేంద్ర ఎన్నికల సంఘం అధికారులపై చర్యలకు ఉపక్రమించిన తరుణంలో ఎంపీగా ఎన్నికైన గురుమూర్తి ఎన్నికను రద్దు చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హాయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా, నగరపాలక సంస్థ కమిషనర్ గా విధులు నిర్వహించిన ఐఏఎస్ అధికారి గిరీషా ఉత్తమ అధికారిగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి అధికారిని నేడు అధికార దాహంతో ఒత్తిళ్లకు గురిచేసి దొంగ ఓట్లు నమోదు చేయించి నేడు సమాజంలో అధికార పార్టీ నేతలు దోషిగా నిలబెట్టారన్నారు. ఎవరైతే అధికార పార్టీకి అండగా నిలిచిన అధికారులను ఒత్తిళ్లకు గురిచేసి దొంగ ఓట్లు నమోదు చేయించారు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దొంగ ఓట్లకు తిరుపతిలో సహకరిస్తూ ప్రధాన సూత్రధారులైన వారిని వారితోవారికి అండగా నిలిచిన అధికారులపై కేంద్ర ఎన్నికల కమిషన్ కఠినంగా వ్యవహరించి చర్యలు తీసుకుంటూ ఇలాంటి పునరాగం కాకుండా పటిష్టంగా ఎన్నికల నియమాలని నిర్వహించాలని కోరారు. దొడ్డిదారిలో అధికారం చేపట్టడానికి దొంగ ఓట్ల మార్గాన్ని ఎంచుకున్న అధికార పార్టీ నాయకులు తాత్కాలిక సేవలు నిర్వహిస్తున్న సిబ్బందిపై దొంగ ఓట్ల నెపాన్ని నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని అటువంటి వారి ఆటలు కట్టించి కేంద్ర ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించాలన్నారు.

2024లో జనసేన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో విచారణ కమిటీ వేయించి దొంగ ఓట్లకు బాధ్యులైన వారిని సమాజం ముందు నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, దినేష్, వెంకటేష్, లోకేష్, అన్నామలై ఆచారి పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తి నియోజకవర్గంలో

# వాడవాడల అయోధ్య శ్రీరాముని అక్షింతలు పంపిణీ



శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి సూచనలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేట, కైకాల వీధిలో కోలా ఆనంద్ కుమార్ నేతృత్వంలో ఇంటింటికి అక్షింతలను, ఆహ్వాన పత్రికలను భక్తి శ్రద్ధలతో బీజేపీ కార్యకర్తలతో కలసి అక్షింతలు, అయోధ్యా శ్రీరామ ఆలయ ప్రతిమలను పంపిణీ చేయడం జరిగినది. దానికి ముందు స్థానిక గాంధీ వీధిలోని "శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి జ్ఞాన వినాయక స్వామి" వారి ఆలయంలో అయోధ్య నుంచి ట్రస్ట్ ద్వారా పంపిన ఆహ్వాన పత్రికలు, అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రతి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో కలిసి అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ ఘనంగా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా ప్రతి ఇంటి నుంచి మహిళలు భక్తిశ్రద్ధలతో అక్షింతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భక్తులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, వివిధ సంఘాలు సభ్యులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు పగడాల ప్రతాప్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోనేటి అయ్యప్ప, సీనియర్ నేతలు జీ.వి. అమర్నాధ్, కన్నా వెంకటేశ్వర్లు, యువమోర్చా నేతలు తానికొండ్ల భరత్ నాయుడు, సజ్జ హరీష్, కటికం చెందు, నాని, అబ్దుల్లా, మురళి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.